www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 18 ఏప్రిల్ 2023

రంజాన్ తోఫా పంపిణీ

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి - రాయచోటి

రంజాన్ పండుగ సందర్భంగా రాయచోటి కోర్టులో న్యాయవాది గుమస్తాలుగా పనిచేస్తున్న 30 మందికి నిత్యావసర సరుకులను రాయచోటి బార్ అసోసియేషన్ తరఫున సోమవారం పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయగిరి రామాంజనేయులు చేతుల మీదుగా రాయచోటి బార్ అసోసియేషన్ హాల్‌లో అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని మిరాయి గిరి భాదరభాషా సౌజన్యంతో రంజాన్ తోఫాను పంపిణీ చేయడం సంతోషకరమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడతామన్నారు. కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

సైకిల్ సత్తా చాటేనా!

జిల్లాలో టిడిపి బలోపేతంపై టిడిపి అధ్యక్షులు చంద్రబాబు దృష్టి సారించారు. రాయలసీమ కూడలియైన కడప పట్టణంలో సీమ లోని 35 అసెంబ్లీ ఇన్‌ఛార్జులు, ఇతర ముఖ్యనేతలతో జోన్-5 రివ్యూ సమావేశం పేరిట కసరత్తు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జోన్ల వారీగా రివ్యూ సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చేదు ఫలితాలు ఎదురైన నేపథ్యంలో రాయలసీమలో పునర్వైభవాన్ని సాధించుకునేందుకు కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది. జోన్-5 రివ్యూ సమావేశానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులతోపాటు కీలక నేతలూ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.ఈనేపథ్యంలో జిల్లా నాయకత్వం టిడిపి అధినేత పర్యటనను జయప్రదం చేయడంపై దృష్టి సారించింది.

కడపలో జోన్-5 సమీక్ష సమావేశం
35 అసెంబ్లీ ఇన్‌ఛార్జులు, నేతల హాజరు
నేడు జిల్లాకు చంద్రబాబు రాక

సమీక్ష సమావేశానికి సిద్ధమవుతున్న ప్రాంగణం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని పుత్తా ఎస్టేట్‌లో జోన్-5 రివ్యూ సమావేశ నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఇందులోభాగంగా టిడిపి అధ్యక్షులు చంద్రబాబు మంగళవారం మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 5.30 గంటల వరకు సీమలోని కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, హిందూపురం పార్లమెంట్ స్థానాల పరిధిలోని 35 అసెంబ్లీ ఇన్‌ఛార్జులు, ఇతర ముఖ్య నేతలతో ముఖాముఖి సమావేశం కానున్నారు. ఈమేరకు టిడిపి జిల్లా నాయకత్వం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది.2019 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాను వైసిపి క్లీన్‌స్వీప్ చేసింది. ఇదేరాయలసీమలో చిత్తూరు జిల్లాలో కుప్పం, అనంతపురం జిల్లాలో ఉరవకొండ, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిమితమైంది. 2014 సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావడంలో భాగంగా టిడిపి జోన్ల వారీగా రివ్యూ సమావేశాల పేరిట సిద్ధమవుతోంది.

రాష్ట్రవ్యాప్త నిరసనలకే పరిమితం

టిడిపి రాష్ట్ర నాయకత్వం బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ వంటి నిరసన కార్యక్రమాల నిర్వహణకే జిల్లా నాయకత్వం పరిమితమైంది. జిల్లాలో వైసిపి నాయకుల కబ్జాలకు, ఇతర అక్రమాలకు, దాడులకు సంబంధించి సొంతంగా కార్యక్రమాలు నిర్వహించలేక పోయింది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అధికార పార్టీ అక్రమాలను, అన్యాయాలను ఎదురించడంలో జిల్లా నాయకత్వం విఫలమైంది. దీనికితోడు జిల్లా టిడిపికి సమర్థ నాయకత్వం కొరవడింది. బహునాయకత్వం కారణంగా శ్రేణుల్లో స్పష్టత కొరవడింది. కడప జిల్లాలో ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాల్లో అధికార వైసిపికి ప్రతిపక్ష టిడిపి ముఖాముఖి పోటీ నెలకొంది. 2009లో వైసిపి ఆవిర్భావం నుంచి అసెంబ్లీ ఎన్నికల పోరులో పోటాపోటీగా పోటీనివ్వడమేగాని ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడంలో విఫలమవుతూనే వస్తోంది. 2009, 2014 అసెంబ్లీ ఎన్నిల పోరులో రాజంపేట అసెంబ్లీ స్థానంతో టిడిపి సరి పెట్టుకోవాల్సి వచ్చింది. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం వైసిపి శ్రేణుల దాడుల నేపథ్యంలో టిడిపి శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో భాగంగా దాడులను ఎదుర్కొనేందుకు ఉద్దేశించి టిడిపి అధ్యక్షులు చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక, న్యాయపరమైన సహాయం చేస్తామని ఇచ్చిన హామీ ఆచరణకు నోచుకోలేదు. ఫలితంగా టిడిపి శ్రేణుల్లో నైరాశ్యం అలుముకుంది. ఇటీవల మండలి ఎన్నికల్లో ఆశావహమైన ఫలితాలు సాధనలోనూ విఫలమైంది. పిడిఎఫ్ ఓటు సహాయంతో రెండు, మూడు స్థానాల ఓట్లతో గట్టెక్కిన సంగతి తెలిసిందే.

2024లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపి అధ్యక్షులు కొన్ని అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం తెలిసిందే. ఇందులోభాగంగా జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు టికెట్లను దాదాపూ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో జిల్లాలో జోన్-5 రివ్యూ సమావేశం నిర్వహించడం ఉత్సాహం కలిగిస్తోంది. 2004 నుంచి జిల్లాలో వరుస ఓటములు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నాయకత్వం టికెట్ల కేటాయింపుల్లో ప్రజల్లో ఉన్న నాయకులకు టికెట్లు కేటాయిస్తే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ఇందులోభాగంగా కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, రాయచోటి టికెట్ వేటలో పలువురు పోటీపడుతుండడంతో గందరగోళం నెలకొంది. పులివెందుల ఇన్‌ఛార్జిగా బి.టెక్ రవి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జిగా భూపేష్‌రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మైదుకూరు ఇన్‌ఛార్జిగా పుట్టా సుధాకర్‌యాదవ్, బద్వేల్ ఇన్‌ఛార్జి డాక్టర్ రాజశేఖర్ ఉన్న సంగతి తెలిసిందే. 2024 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వీరిలో టికెట్లు ఎవరికి దక్కుతాయోనని ఆందోళన నెలకొంది.

బిజెపిని దేశం నుంచి తరిమికొడదాం

సిపిఎం-సిపిఐ రాజకీయ ప్రచార భేరిలో నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న బిజెపిని దేశం నుంచి తరిమికొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శివరామకృష్ణ దేవర పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వామ పక్షాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం మూడో రోజు ప్రచార భేరిని స్థానిక పాతబస్టాండ్‌కు చేరుకుంది. బిజెపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్న మైందని అన్నారు. మోడీ, అమిత్ షాల నాయకత్వంలో బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాల్సిన ప్రజలనుధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తుందని తెలిపారు.కరెంటు బిల్లులు ముట్టుకుంటేనే షాకులు కొడుతున్నాయని. పెరిగి పోతున్న పెట్రోల్, డీజిల్ ధరలు మన బతుకుల్లో మంటలు రాజేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మణి, సుబ్బరాయుడు, నరసయ్య పాల్గొన్నారు.

మదనపల్లె: ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

బి.కొత్తకోట : బిజెపి వ్యతిరేక విధానాల వల్ల ప్రమాదంలో పడిన మన దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందని, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని కాపాడుకునేందుకు అందరూ కలసి రావాలని సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గ కార్యదర్శి ఎస్. మనోహర్‌రెడ్డి, విజ్ఞప్తి చేశారు. సిపిఎం, సిపిఐ ప్రచారభేరిలో భాగంగా స్థానిక జ్యోతిచౌక్ నుంచి ర్యాలీ నిర్వహించారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశానంటాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్ప గించేందుకు సన్నహాలు చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యావసర సరుకులు ఆకా శానంటాయని, సామాన్యుడు జీవించలేదని స్థితికి చేరుకున్నారని వాపోయారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచేసి ప్రజలపై పెనుభారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్.సలీం బాషా, సీని యర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, సిపిఐ మండల నాయకులు ఎం.అష్రఫ్ అల్లి,హెచ్.షమీవుల్లా, ఎస్.జవహర్ బాబు, కె..బాలకృష్ణ, గంగులప్ప, దుమ్ము బాబు, షఫీ, హబీబ్, మైనుద్దీన్, వెంకటేష్, రియాజ్, రెడ్డప్ప, గంగాద్రి, సోము, కృష్ణప్ప, శ్రీనివాసులు, ఖాసీం పాల్గొన్నారు.

బి.కొత్తకోట : ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నాయకులు

దేశ సంపదను దోచి పెడుతున్న మోడీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ప్రధాని మోడీ దేశ సంపదను తన మిత్ర బృందమైన అంబాని, అదానికి దోచిపెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమం మునిసిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు కరపత్రాలను పంచుతూ ప్రదర్శన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చి శాశ్వత అధ్యక్షులుగా ఉండాలని నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్య త్వాన్ని ప్రజాస్వామ్యంగా తొలగించి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని పేర్కొ న్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి.హరేంద్రనాథ్ శర్మ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలే సిఎం లక్ష్యం : ఎంపీ

ప్రజాశక్తి-పీలేరు

పేదవారి సొంతింటి కలను నిజం చేయాలన్నదే ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, కలెక్టర్ గిరీష అన్నారు. సోమవారం మండలంలోని ఎపిఐఐసి లేఅవుట్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతున్న ప్రతి పేదవారికీ ఇంటి స్థలం, సొంతిళు ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో 1.10 లక్షల ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. పీలేరు మండలంలోనే అర్హులైన పేదలకు 10 వేల ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. పట్టా తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇళ్లు నిర్మించుకోవాలని, ఇళ్ల నిర్మాణానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పీలేరు పట్టణంలో వాటర్ ప్లాంట్లు పెట్టి ఉచితంగా మినరల్ వాటర్ ప్రజలకు ఇస్తున్నామన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఊరికి నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడివిపల్లి ప్రాజెక్టు నుంచి పీలేరుకు శాశ్వతంగా తాగు నీరు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథరెడ్డి, రాయచోటి ఆర్‌డిఓ రంగస్వామి, ఎపిస్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్ నాయుడు, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, డైరెక్టర్లు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పేదలందరికీ ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

నిర్దేశించిన గడువులోగా రీసర్వే పూర్తి : కలెక్టర్

రాయచోటి: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే పక్కాగా పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రీ సర్వే, సాధారణ ఎన్నికలు, వసతి గృహాల పర్యవేక్షణ, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్ణీత కాల పరిమితిలోగా హద్దురాళ్ల ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. స్టోన్ ప్లాంటేషన్‌పై నిర్లక్ష్యం చూపరాదని, ఫేజ్-2 కింద చేపట్టిన రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్ పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. సిసిఎల్ఎఆదేశాల మేరకు రీ సర్వే చేసే సమయంలో భూమి పైన రోడ్డు, వంక, వాగు ఇలా ఏముంటే అదే రికార్డులలో పక్కాగా నమోదు చేయాలన్నారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈవేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల మేరకు ప్రొసీజర్ ప్రకారం డిలీషన్, ఆడిషన్స్ చేయాలన్నారు. ఆడిషన్స్‌కు సంబంధించి ఇఆర్ఓ తప్పక ఎంక్వయిరీ చేయాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రతి బిఎల్ఓ ఆరు రిజిస్టర్లు మెయింటినెన్స్ చేయాలన్నారు. ప్రతి తహశీల్దార్ బిఎల్ఓ రిజిస్టర్లు చూస్తున్నారా? లేదా? పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఎడి జయరాజ్, కలెక్టరేట్ ఎఓ బాలకృష్ణ, గ్రామ వార్డు సచివాలయాల ఎఓ మనోహర్ రాజు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాశక్తి-మదనపల్లె

త్యాగాలు భలిదానాలతో ఏర్పాటు చేసిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ విరమించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం ఎఐటియుసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ వ్యతిరేకంగా మదనపల్లి మున్సిపల్ కార్యాలయం చర్చి వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వీరికి సిపిఎం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై కత్తిగట్టిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరో వంచనకు పాల్పడిందని పేర్కొన్నారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగర్ సింగ్ కులస్తే విశాఖ ఉక్కుపై పరస్పర విరుద్ధమైన ప్రకటనలతో ఇస్తున్నారని వాపో యారు. స్టీల్ ప్లాంటు గొంతు నులిమి కేంద్రం హత్య చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ మిన్నకుండడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రజలను గందరగోళ పరచడానికే పార్లమెంటులో ఒక్కోసారి ఒక్కో ప్రకటన బీజేపీ ప్రభుత్వం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను ఆపడానికి రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలతో అఖిలపక్షం వేసి కేంద్రంతో పోరాటానికి సిద్ధపడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి.హరేంద్రనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప పాల్గొన్నారు.

విశ్రాంతి గదుల నిర్మాణం అభినందనీయం : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి ఏరియా ఆసుపత్రిలో రోగి సహాయకుల సౌకర్యార్థం విశ్రాంతి గదులను నిర్మింపచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.ఆసుపత్రి ప్రాంగణంలో రూ.36 లక్షల సొంత డబ్బుల వ్యయంతో రోగి సహాయకుల వసతి గదులున వీరబల్లె మండలం గడికోట కు చెందిన వి మల్లికార్జున రెడ్డి, వారి కుమారుడు భార్గవ్‌రెడ్డి నిర్మించారు. వాటిని సోమవారం ఆయన ప్రారబించారు. ఈ సందర్భంగా గదుల నిర్మాణ దాత మల్లికార్జునరెడ్డిని ఎమ్మెల్యే, ఆసుపత్రి వైద్యాధికారులు, పట్టణ ప్రముఖులు పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలును త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఎండిఐసి అధికారులకు సూచించారు. నిర్మాణ పనులపై ఆయన ఆరా తీశారు. జులైలోగా పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లాఖాన్, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ రెడ్డిభాస్కర్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్, దుద్యాల బసిరెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నర సింహారెడ్డి, ఫయాజ్ అహ మ్మద్, ఎస్‌పిఎస్ రిజ్వాన్, షబ్బీర్, రత్నశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, పల్లా రమేష్, గువ్వల బుజ్జి బాబు, ఎపి ఎంఐడిసి ఎస్ఇ కృష్ణా రెడ్డి, ఇఇ సురేంద్ర నాథరెడ్డి పాల్గొన్నారు.

గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య

- విగ్రహావిష్కరణలో కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

తొలి తెలుగు వాగ్గేయ కారుడు అన్నమయ్య రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు అన్నారు. పట్టణంలోని కడప-చిత్తూరు జాతీయ రహదారి రింగ్ రోడ్డు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన తొలి తెలుగు వాగ్గేయకారుడు, పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తాళ్లపాక అన్నమా చార్యుల పేరుతో 'అన్నమయ్య జిల్లా'ను ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామివారిని కీర్తిస్తూ 32 వేల కీర్తనలు రచించారన్నారు. అన్నమయ్య సంకీర్తనల్లో ఎన్నో ఉన్నత భావాలు, సమానత్వపు భావాలు కనిపిస్తాయి అన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో అంతటి మహానుభావుడి విగ్రహం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయజూర్ రెహమాన్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మదన్ మోహన్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేను ఎవరితోనూ కుమ్మక్కు కాలేదు

సిబిఐ సరైన కోణంలోనే విచారిస్తోంది
విలేకరుల సమావేశంలో డ్రైవర్ దస్తగిరి

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

'నేను ఎవరితోనూ కుమ్మక్కై డబ్బులు తీసుకోలేదని' వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో నిందితుడైన డ్రైవర్ దస్తగిరి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కుమ్మక్కు అయినట్లు నిరూపిస్తే జీవితాంతం జైలుకు వెళ్లడానికి సిద్ధమని, లేనిపక్షంలో మీరు పార్టీని, పదవులను వదలుకుని జైలుకు వెళ్లే శక్తి ఉందా అని సవాల్ విసిరారు. సిబిఐ సరైన కోణంలో వివేకా హత్య కేసును దర్యాప్తు చేస్తోందన్నారు. గతంలో ఉన్న సిబిఐ అధికారి రాంసింగ్, తాజా అధికారి ఇద్దరూ ఒకే దారిలో వెళ్తున్నారంటే నూటికి వెయ్యి పాళ్లు సరైన కోణంలోనే విచారణ సాగు తోందన్నారు. ఎంపీ చెప్పినా, మరొకరు చెప్పినా న్యాయమే గెలవాలని కోరుకుంటున్నామని చెప్పారు. అప్రూవర్‌గా మారకముందు దస్తగిరి అంటే ఇష్టమని, వాంగ్మూలం ఇచ్చిన అనంతరం చెడ్డవాడు కావడమా అని ప్రశ్నించారు. మీరు చెప్పినట్లే లెటర్ తదితర ప్రాసెస్ సాగించామని తెలిపారు. గతంలో తనకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌లతో ప్రాణహాని ఉందని ఆరోపించానని, తాజాగానూ అదే చెబుతున్నానని తెలిపారు. రెండు నెలలు కంతు కట్టలేదనే నెపంతో తన వాహనాన్ని ఫైనాన్స్ వాళ్లు వేధించడంలోని మతలబు ఏమిటని ప్రశ్నించారు.

వరికోతకు సన్నద్ధం

డీజిల్ పెరుగుదలతో అదనపు భారం
ఆందోళనలో రైతన్నలు

ప్రజాశక్తి - రాయచోటి



జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వరి పంట కోతకు రైతన్నలు సంసిద్ధమయ్యారు. .అన్నమయ్య జిల్లాలో ఈ ఏడాది రబీ సీజన్‌కు సంబంధించి సాధారణ విస్తీర్ణం 188806 ఎకరాలుండగా11385 ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా పీలేరు 655, కె.వి. పల్లె 372, వాయల్పాడు 1127 , గుర్రంకొండ 661, కలికిరి 1148 ,కలకడ 497, పెద్దమండెం 498, మదనపల్లె 211, నిమ్మనపల్లి 10 72, రామసముద్రం 306, బి.కొత్తకోట 151, కురబలకోట 98, తంబళ్లపల్లె 279, ములకలచెరువు 61, పెద్ద తిప్ప సముద్రం 248, కోడూరు 57, చిట్వేల్ 43, ఓబులవారిపల్లె 174 , పుల్లంపేట 2, రాజంపేట 492, పెనగలూరు 134, నందలూరు 700 ,వీరబల్లి 45, రామాపురం 106, గాలివీడు 475, ఎల్ఆర్ పల్లి 326, చిన్నమండెం 506, సంబేపల్లి 408, సుండుపల్లె 142, రాయచోటి 392 ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. ఈ సీజన్ అధిక దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. పెట్రోల్, డీజిల్ రోజు రోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలతో పాటు రైతులపైనా దీని ప్రభావం పడింది. గత ఏడాది ఒక ఎకరం వరి చేను కోయడానికి కోత మిషన్ కు రూ.2,000 నుంచి రూ.2100 ఉండగా ఆయిల్ రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో రూ.2500 నుంచి రూ.2600 పలుకుతుందని రైతులు అంటున్నారు. దీంతో తమపై అదనపు భారం పడిందని రైతున్నలు ఆందోళన చెందుతున్నారు. త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దాన్యం కొనాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఖర్చులు పెరిగాయి..

వరి పంట చేతికి వచ్చే సమయానికి ఖర్చులు భారంగా మారాయి. మందులు, ఎరువులు ధరలు అమాంతంగా పెరిగాయి. వరి పంటలో రైతులకు గిట్టు బాటు ధర దక్కడంలేదు. వరి పంట కోత ఏడాది పెరుగుతూనే పోతున్నాయి.ఎకరానికి సుమారుగా రూ.40 వేల వరకు ఖర్చు అవుతోంది.

-అబ్బవరం వెంకటరమణ, రైతు, రాయచోటి

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తాం. ఇప్పటికి వరకు నందలూరు, రాజంపేట, కోడూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కోతలు పూర్తి అయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో 10 రోజులకు కోతలు పూర్తి అవుతాయి.

-ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి, రాయచోటి.

నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు

పిటిఎం రోడ్డుకు మహర్దశ
- తీరనున్న వాహనదారుల కష్టాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చొరవతో బి.కొత్తకోట నుంచి పిటిఎం రోడ్డు మహర్దశ సంతరించుకోనున్నది. గతంలో ఇక్కడ తారు రోడ్డు ఉండడం వల్ల వర్షం పడినప్పుడల్లా గుంతలు ఏర్పడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది పడేవారు. అధికారులు తాత్కాలిక ఉపశమనం కోసం మట్టితో ఆ గుంతలను పూడ్చేవారు. వర్షం పడితే మళ్లీ యథావిధిగా రోడ్డు గుంతల మయంగా మారేది. రోడ్డు నిర్మాణంపై నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకొని రోడ్డు వేస్తే ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రజల అభిప్రాయంపై ప్రజాశక్తి దినపత్రికలో వరుసగాకథనాలు ప్రచురితమయ్యాయి. సమస్య ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దృష్టికి వెళ్లడంతో వాహన దారులకు ఇబ్బందులు కలుగకుండా సిమెంటు రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు తారు రోడ్డు స్థానంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు పనులను ముమ్మరంగా చేస్తుండటంతో వాహన దారులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటి పన్ను తగ్గించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని నివాస ఇండ్లపై వసూలు చేస్తున్న అధిక పన్నులు, అపరాధ రుసుంను వెంటనే తగ్గించి పట్టణ ప్రజలపై పెనుభారాన్ని తగ్గించాలని సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధిక పన్నులకు నిరసనగా ఆ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పన్నుల ఖాతా లోకి జమచేసి పెను భారాలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు యస్.సలీంబాషా, సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, సిపిఐ, ఎఐటియుసి మండల నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుడి మృతి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని వెంగంవారిపల్లి సచివాలయం పరిధిలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న అమిటి.వెంకటప్ప(56) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు సర్పంచ్ జి.శ్రీవాణి నవీన్ తెలిపారు. సోమవారం సర్పంచు జి.శ్రీవాణి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు నవీన్ దహనసంస్కారాలకై మృతుని కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించినట్లు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మీదేవి, కుమారుడు రెడ్డిప్రసాద్, కుమార్తె రెడ్డిప్రసన్న ఉన్నారు. వారు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు నవీన్, వేణుగోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులుశెట్టి, ఎన్.వెంకటరమణ, బొట్టు రమణ పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సృజన

రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నందలూరు

ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్‌లో భాగంగా మండలంలోని లేబాక సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 60మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సృజన తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు వివిధ జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సలహాలు, అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఊహ, ఎఎన్ఎం చంద్రకళ, సుబ్బయ్య, ఆశలు, 104 సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ :** మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొంతలవారిపల్లి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ యంవి.కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు ప్రతి నెల 104 లో చూపించుకోవడం వలన ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. బిపి, షుగర్, కేన్సర్, క్షయవ్యాధిగ్రస్తులను ఆన్‌లైన్ రిపోర్ట్ చేయాలని వారిని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మొత్తం ఒపి 85 మందికి వైద్యం అందించారు. కార్యక్రమంలో ఎంపి హెచ్ఇఒ జయరామయ్య, కె.సుబ్బరత్నమ్మ, పిహెచ్ఎన్, సూపర్‌వైజర్ షేక్ ముజీబ బాషా,ఎమ్ఎల్‌హెచ్‌పిఎస్ లావణ్య, ఆరోగ్య కార్యకర్తలు పి.శ్రీలక్ష్మి, శివ కుమార్, డేటాఎంట్రీ ఆపరేటర్ రోజా, ఫైలట్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు ఏర్పాటు

ప్రజాశక్తి-సుండుపల్లి

భక్తిశ్రద్ధలతో రోజా ఉంటున్న మైనార్టీ సోదరుల కోసం ఇఫ్తార్ విందును కలెక్టర్ ఉత్తర్వులు మేరకు మండలంలో ఉన్న ముస్లిం సోదరులకు ఎంపిడిఒ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహించి, రోజుకు ఐదు సార్లు నమాజ్ చేసే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్ర, పంచాయతీ సెక్రెటరీ, విఆర్ఎలు, విఆర్ఒలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** రంజాన్ మాసంను పురస్కరించుకొని మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి పాల్గొన్నారు. స్థానిక మైనార్టీ నాయకులు రహమాన్‌ఖాన్, ముకాసిద్ అలీఖాన్, నూర్ మోహి ద్దీన్‌ఖాన్, ఖాసీం, నాయకులు ఈశ్వర, ఎర్రయ్య, నరసింహారెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. హిందూ ముస్లింలు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలను జరుపుకోవడం హర్షణీయమన్నారు.

టిడిపి అధికారంలోకొస్తే రైతులకు ఉచిత విద్యుత్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-గుర్రంకొండ

టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మధు కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల పైన గ్యాస్ బండ పెట్రోల్ బాదుడు నిత్య అవసర సరుకులు పైన అనేక రకాల ట్యాక్స్ విధిస్తూ పేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుకుంటుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని అధికాంలోకి వచ్చి మీటర్లకు అగ్రిమెంట్లు చేసుకొని రైతులను నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి నియోజకవర్గం, రాష్ట్రంలో పార్టీ అధికారంలోనికి వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాయని జగదీష్, ఎంపిటిసి రెడ్డి ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపిటిసి ఎజాజ్ అహ్మద్, మాజీ సర్పంచ్ నౌషాద్‌అహ్మద్, మేకలచలపతి, ఎల్లుట్ల మురళి, హరిప్రసాద్ నాయుడు, చలమారెడ్డి, నడిమి కంద్రిక సుధాకర్, చంద్రబాబు, క్రాంతికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

'మహిళల ఆర్థికాభివృద్ధే సిఎం ధ్యేయం'

మహిళలకు ఆసరా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-నందలూరు

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర నాథరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయం సమీపంలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా రుణ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మూడవ విడతలో రూ.6.90 కోట్లు రుణమాఫీ చేశారని తెలిపారు. మొత్తం రూ.20.70కోట్లు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా మేజర్ పంచాయతీ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, స్థానిక నాయకులు అరిగల సౌమిత్రి చంద్రనాథ్, భువన బోయిన లక్ష్మీనరసయ్య, నడివీధిసుధాకర్, పెనుబాల నాగసుబ్బయ్య, గొబ్బిళ్ళత్రినాథ్, అన్నం నాగేంద్ర, మోడపోతుల రాము, అనుదీప్, జయసింహ, ఎపిఎం వసుంధర, సిసిలు రామచంద్ర, విజయలక్ష్మి, సుభద్ర, విజయకళ, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఐకమత్యంతో జాతరను జరుపుదాం

ప్రజాశక్తి-గాలివీడు

సమావేశంలో మాట్లాడుతున్న మిట్టపల్లి వేదమూర్తిరెడ్డి

గ్రామస్తుల ఐకమత్యంతో అందరి ఆమోదంతో గాలివీటి టమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తామని పిఎసిఎస్ అధ్యక్షుడు మిట్టపల్లి వేదమూర్తిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాలివీటిటమ్మ గుడిలో గ్రామ ప్రజ లందరి సమక్షంలో జాతర ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1న గాలివీటిటమ్మ బయటికి తీయడం, 2న వీరబల్లి వాస్తవ్యులు పట్టు వస్త్రాలు అలంకరించడం జరుగుతుం దన్నారు. 8,9వ తేదీలలో గాలివీటిటమ్మ జాతర నిర్వహిండానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషన్‌రెడ్డి మాట్లాడుతూ గాలివీడు మేజర్ పంచాయతీలో ఉన్న మనంతా ఐక్యంగా ఉంటే జాతర ఘనంగా జరుగుతుందని చెప్పారు. పక్కిరరెడ్డిగారిపల్లిలో రెండు చాందిని బండ్లు ద్వారా జాతర నిర్మిస్తున్నామని, ప్రజలు సహకారం అందిస్తే మరి కొంత వైభంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గోపినాథ్‌రెడ్డి, హేమకుమార్ రెడ్డి, ఎస్‌పి పరశురామ్, మహేష్, సూరిబాబు, రామానుజులు, సుబ్బారెడ్డి పంచాయతీ మెంబర్ గాలివీటి వెంకటరమణ లక్ష్మయ్య, సాయినాథ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఆయూబ్ బాషా

బి.కొత్తకోట : చిత్తూరు జిల్లాలోని పుంగనూరులో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పట్టణానికి చెందిన వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్‌బాషా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి తనను ఆప్యాయంగా పలకరించారని అన్నారు.

అభాగ్యులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-పుల్లంపేట

పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో పేదవారికి, విభిన్న ప్రతిభావంతులకు దాత కార్తీక్‌కుమార్ నాయుడు సాయంతో నిత్యవసర సరుకులు ఎస్‌బివిడి సభా ప్రాంగణంలో పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బన్నసారెడ్డి చేతులు మీదుగా సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కపూట గడవలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేయడానికి మాసంఘము వారు ఎల్లప్పుడు ముందుంటామని తెలిపారు. దాతలు సహకరించి అభాగ్యులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. వృద్ధులకు అండగా నిలుద్దామని కోరారు. కార్యక్రమంలో రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్, ఉపాధ్యక్షుడు ఖాదర్‌బాషా, పోస్ట్‌మేన్ వెంకటేష్, సంఘ సభ్యుడు జ్యోతీశ్వర్ నాయుడు, సంఘ వాలంటీర్లు మురళీ, నాగార్జున పాల్గొన్నారు.

విఆర్‌ఒలతో మాట్లాడుతున్న తహశీల్దార్ నరసింహకుమార్

భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కొనుగోలు చేసినా, అమ్మినా కబ్జా చేసినా కఠినంగా వ్యవహరిస్తామని తహశీల్దార్ నరసింహ కుమార్ హెచ్చరించారు. సోమవారం తనఛాంబర్‌లో విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసిన గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భూములను కాపాడే విధంగా అడుగులు వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై స్పందించాలన్నారు. స్పందనలో అర్జీదారులు సమర్పించిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని విఆర్‌ఒలను ఆదేశించారు. కలెక్టర్, జెసి, సబ్‌కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేసి పెండింగ్ సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. భూ రీసర్వే పై ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, విఆర్‌ఒలు ధనమ్మ, సోమశేఖర్ రెడ్డి ముజీబ్, అంజయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని సమర్పించిన వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

చలివేంద్రం స్థలం కోసం వినతి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులను హుండీలో దాచుకొని ఆ నిధులతో ప్రస్తుత వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని తన సొంత ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో వేప చెట్టు కింద ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరుతూ సోమవారం బోయినపల్లి కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని వేలూరు రాశి సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించారు. చలివేంద్రం ఏర్పాటుకు మల్లేష్ అనే వ్యక్తి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి వేప చెట్టు కింద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని పరిశీలించి విద్యార్థినికి న్యాయం చేయాలని తాహశీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డిని ఆదేశించారు.

పీలేరు : అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-ములకలచెరువు

అగ్నిప్రమాదాలపై విద్యార్థులు తప్పని సరిగా అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక లిడింగ్ ఫైర్‌మెన్లు కృష్ణయ్య, గణేష్‌కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సోంపల్లె పంచాయతీ, రొడ్డి వారిపల్లె విఎస్ఆర్ఎం స్కూల్‌లో విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేప ట్టాల్సిన నివారణ చర్యలపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది వీరభద్రరెడ్డి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** అగ్ని మాపక వారోత్సవాల భాగంగా నాలుగవ రోజు ఫైర్ కార్యక్రమం విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి, సిబ్బందికి, విద్యార్థులకు అగ్ని మాపక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కర స్పాండెంట్ రామచంద్రయ్య, అగ్నిమాపక కేంద్రం ఎస్ఎఫ్ఒ జెసి.బాల ఉస్సేనయ్య, సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు :** అగ్ని ప్రమాదాల నివారణ విషయంలో విద్యార్థులకూ అవగాహన చాలా అవసరమని పీలేరు అగ్నిమాపక అధికారి డి.సుబ్బరాజు, సహాయ అగ్నిమాపక అధికారి బి. శ్యాం ప్రకాష్ తెలిపారు. పట్టణ శివారులోని చిత్తూరు రోడ్డులో ఉన్న శ్రీ భువన విద్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నాలుగవరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్యాస్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, రిస్క్ మెథడ్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గుణలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక కేంద్రాధికారి డి.సుబ్బారాజు, సహాయ అగ్నిమాపక అధికారి బి.శ్యాంప్రకాష్, ఎల్ఎఫ్‌లు నాగిరెడ్డి, ఎన్.హేమాద్రిరెడ్డి, జి.కృష్ణమూర్తి, కె.శ్రీనివాసులు, యం.వెంకటేష్, ఎస్.వెంకటరమణ, ఎ.రెడ్డిశేఖర్, టి.షఫీ, షకీల్‌బాషా పాల్గొన్నారు.

మల్లయ్య కొండకు సందర్శకుల తాకిడి

తంబళ్లపల్లి : తంబళ్లపల్లి సమీపంలోని మల్లయ్య కొండపై ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం సందర్శకుల తాకిడితో కిటకిటలాడింది. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎపిజిబి రిటైర్డ్ మేనేజర్ రెడ్డి, భారతీ దంపతులు గౌరమ్మ గుట్టలో వెలసిన గౌరమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ చేశారు.

CHANGE OF NAME

Vallepu Subbaiah (old name), S/o Vallepu Subbaiah, D.No:4/22, R.Vaddipalli, Pullampet, Annamaiah Dt, A.P. Have been changed my name as VALLEPU CHALAPATHI (New Name)

రక్తదానం చేస్తున్న మిట్స్ విద్యార్థులు

'మిట్స్'లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కురబలకోట

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ అకాడమి డైరెక్టర్ ఎన్.ద్వారక నాథ్ పాల్గొని మాట్లాడారు. రక్త దానం చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవా లన్నారు. మానవ శరీరంలో ఏ అవయవం పని చేయాలన్నా, అవయవాలు అన్నీ సక్రమంగా వాటికి తగినంత శక్తి అనేది అవసర మవుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సి.యువరాజ్ మాట్లాడుతూ 150 మంది విద్యార్థులు ఎంతో ఆసక్తితో రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జైభీమ్ సేవాసంస్థ సభ్యులు

గంగమ్మ దేవస్థానం భూములను రక్షించండి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని అనంతపురం గంగమ్మ దేవస్థానం భూములను ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు, ఎండోమెంట్ అధికారులు భూములకు రక్షణ కల్పించాలని జైభీమ్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు చెంచర్ల ఆంజనేయులు, వెంకట్రామరాజు తహశీల్దార్‌ను కలిసి వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా జై భీమ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు చెంచర్ల ఆంజనేయులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన అనంతపురం గంగమ్మ దేవస్థానం భూములు కొందరు రాజకీయ నాయకులు అండతో ఆక్రమణ చేస్తున్నారని అన్నారు. ఇంటి నిర్మాణం కోసం రాత్రికి రాత్రికి పునాదులు తీస్తున్నారన్నారు. మండల రెవెన్యూ అధికారులు ఎండోమెంట్ అధికారులు అనుమతి లేకుండా యథేచ్ఛగా ఆక్రమణ చేస్తున్నారని చెప్పారు. తహశీల్దార్ భూములపై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకొని దేవస్థాన భూములను రక్షించి, సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న స్కూల్ కరస్పాండెంట్

విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగు తుందని విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తమ పాంశాలలో ఉత్తమ విద్యా బోధనతోపాటు కరాటేలో ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు, యువతులు, మహిళలు తమను తాము రక్షించుకోవడానికి ఎంత దోహద పడుతుందని అన్నారు. కరాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, మానసికోల్లాసం పెరుగుతుందన్నారు. ఆత్మరక్షణ విద్య శిక్షణలో మదనపల్లి యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎఆర్.సురేష్, మాస్టర్ మణిల సహకారం మరువ లేనిదన్నారు. వారు విద్యార్థులకు కరాటే శిక్షణను చాలా చక్కగా నేర్పిస్తున్నారని కొనియాడారు. అనంతరం కరాటే మాస్టర్ మాట్లాడుతూ విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు సహకారంతో పాఠశాల విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థులు, యువతులపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యతోపాటు కరాటే, డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వం, క్రీడలు తదితర అంశాలపై శిక్షణను ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడానికి కరస్పాండెంట్ ఎన్.సేతు ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. ఇక్కడ కరాటేలో ప్రతిభ కనపరిచిన వారిని మలేషియాలో జరిగే అంతర్జాతీయ పోటీలకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నీలమ్మ

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు..పిటిఎం మండలం గొడుగువారి పల్లికి చెందిన నవీన్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంలో అత్త నీలమ్మ, అతని కుమారుడు ధనుష్ వీరు ముగ్గురు వెళ్తుండగా తనకి ఎదురుగా పిటిఎం వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వస్తున్న లక్ష్మన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో నవీన్ ద్విచక్ర వాహనంలో కూర్చున్న నీలమ్మ రోడ్డుపై పడి తలకి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. చిన్నారి ధనుష్ కి ముఖంపైన గాయాలయ్యాయి. కాగా నీలమ్మది కర్ణాటకరాష్ట్రం బాలిరెడ్డిగారిపల్లి. వీరు కురబలకోట మండలం కోసువారిపల్లి జాతరకి వెళ్లి నవీన్ స్వగ్రామమైన గొడుగువారిపల్లికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. నవీన్ తన ముందు వాహనాన్ని ఓవర్ టేక్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ పేర్కొన్నారు.

అతిగా మద్యం తాగి మేస్త్రీ మృతి

ప్రజాశక్తి-ములకలచెరువు

అతిగా మద్యం సేవించి మేస్త్రీ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం, బెంగళూరుకు చెందిన రవి(47) మేస్త్రి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను ఒంటరి జీవితం సాగిస్తున్నాడు. గత 15 రోజుల క్రితం కోసం ఉపాధి కోసం ములకల చెరువుకు వచ్చాడు. తెలిసిన వారి సహాయంతో మండలంలోని అడవిచెరువులో మేస్త్రీగా ఓ ఇంటికి ప్లాస్టింగ్ పనులు చేపట్టాడు. ఆదివారం పనులు ముగించుకొని అడవిచెరువు నుంచి ములకలచెరువు వస్తుండగా రోడ్డు మార్గంలో అతిగా మద్యం సేవించి ఉండడాన్ని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేటప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం ములకలచెరువు పోలీసులకు సమాచారం అందించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MADANAPLLE.
O.S.No.751/2021.

పి.వినోద్ మరియు ఇతరులు. ...Plaintiffs
పి.నారాయణ మరియు ఇతరులు. ...Defendants

To,
పాశం అనసూయ, W/o Late పి.రమేష్, R/a సందిరెడ్డిపల్లె (Vi), H/o వేంపల్లె, మదనపల్లె మండలం.

నోటీసు టు డిఫెండెంట్ నెం.2

పై దావాలోని వాదులు ప్రతివాదులయిన వారి మీద భాగపరిష్కారం దావా వేయడమైనది. పై దావాను 24/04/2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మదనపల్లె నందు హాజరు కావలసినదిగా వేసివున్నారు.కావున రెండవ ప్రతివాది అయిన పి.అనసూయ గారు పై తేదీకి, పై గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ హాజరై మీ అభ్యంతరములు దాఖలు చేసుకోవలెను. లేని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

P.RAM PRASAD
వాది తరపు న్యాయవాది
MADANAPALLE-517 325

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MADANAPLLE.
I.A.NO. 481/2021
O.S.No.751/2021

పి.వినోద్ మరియు ఇతరులు. ...Petitioners
పి.నారాయణ మరియు ఇతరులు. ...Respondents

To,
పాశం అనసూయ, W/o Late పి.రమేష్, R/a సందిరెడ్డిపల్లె (Vi), H/o వేంపల్లె, మదనపల్లె మండలం.

నోటీసు టు రెస్పాండెంట్ నెం.2

పై దావాలోని వాదులు ప్రతివాదులయిన వారి మీద భాగపరిష్కారం దావా వేయడమైనది. పై దావాను 24/04/2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మదనపల్లె నందు హాజరు కావలసినదిగా వేసివున్నారు.కావున రెండవ ప్రతివాది అయిన పి.అనసూయ గారు పై తేదీకి, పై గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ హాజరై మీ అభ్యంతరములు దాఖలు చేసుకోవలెను. లేని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

P.RAM PRASAD
వాది తరపు న్యాయవాది
MADANAPALLE-517 325

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PILER
H.M.O.P. NO. 118 OF 2022

Between:
Patnam Pi Palli Ramnadh. ...Petitioner
And
Patnam Pi Palli Madhavi. ...Respondent

NOTICE TO THE RESPONDENT

To,
Patnam Pi Palli Madhavi W/o Patnam Pi Palli Ramnadh, D/o Lakshminarayana, aged about 31 years, Hindu, R/at Plot No.107 Rajakula colony, Opp.RTO Office, Tirupathi Road, Piler Village, Post and Mandal, Annamayya District, AP.
Madam,
Please take notice that the above petitioner has filed the above H.M.O.P.No.118 OF 2022 against you for granting of Divorce in the above court and the above case stand posted to 16.06.2023 for your appearance either in person or through an Advocate. If you fail to attend before the court on that day, the matter will be decided according to law.

//By Order of the Court//

M.MADHUSUDAN REDDY
ADVOCATE,
PILER- 517214.